# 5

# విధేయులైయుండి దైవభక్తితో కూడిన జీవితమును జీవించుడి (1 పేతురు 2:11–25)

విధేయత చూపుట అనునది క్రైస్తవ జీవితానికి అత్యవసరమైనది.

పేతురు విధేయతను గూర్చిన జాగ్రత్తలు తెలుపుటకు ముందుగా ఆయన విధేయతను సరైన దృష్టితో చూచుటకు సహాయపడు యితర సూచనలు కూడ అందించాడు.

## మిమ్ములను ఎవరూ దూషింపకుండునట్లు దైవభక్తిగల జీవితమును జీవించుడి (2:11, 12)

పేతురు ఆ తరమునకు రెండుసార్లు మానవుని తాత్కాలిక స్వభావమును ఉదహరించెను. ఆయన పత్రిక చదువువారిని స్థిరమైన నివాస స్థలము లేనివారుగా, ఏ సొత్తు లేనివారుగా పరదేశులై ఉన్నారని వర్ణించెను. ప్రారంభ పలుకులు యిలా ఉన్నాయి, "యాత్రికులకు శుభమని చెప్పి" వ్రాయునది (1:1). పేతురు మరొక విషయాన్ని 1:17లో చేరుస్తూ, "మీరు పరదేశులైయున్నంత కాలము భయముతో గడుపుడి" మరియు 2:11లో అదే విషయాన్ని "మీరు పరదేశులును యాత్రికులునై యున్నారు గనుక ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించి …" అని కొనసాగించెను.

పాత నిబంధన కాలపు ప్రపంచము యొక్క పితరులు పేతురు ఆలోచనలకు సహాయపడిరి. పరదేశులు భయపడువారు, మరియు భయముతో ఉండుటకు అన్నివిధాలా కారణము కలవారు. వారి ఆస్తులు స్వాధీనపరచుకొనియుండవచ్చును, లేదా వారు హత్యకు లోనుకావచ్చును. అభ్యంతరపెట్టువారు ఎవరూ లేరు. ఎప్పుడైతే కరువు వచ్చి తప్పనిసరిగా అబ్రహాము పొరుగు దేశానికి వెళ్ళవలసి వచ్చిందో, అప్పుడు అబ్రహాము తన భార్యను ఆశించిన బలవంతుడైన అధికారి, తనను చంపునేమో అని భయపడెను. ఐగుప్తులో ఆయన పరదేశీయుడు, కేవలం ఐగుప్తులో మాత్రమే కాదు! కానానులో ఆయన భార్య చనిపోయినప్పుడు, అబ్రహాము అక్కడ స్థిరపడినా, వారి అనుమతిలేనిదే కనీసం ఆమెను పాతిపెట్టనూ లేదు. అప్పుడు ఆయన: "మీ మధ్య నేను పరదేశినిగాను, పరవాసినిగాను ఉన్నాను. మృతిపొందిన నా భార్య నా కన్నులయెదుట ఉండకుండ, ఆమెను పాతి పెట్టుటకు మీ తావున నాకొక శ్మశానభూమిని స్వాస్థ్యముగా ఇయ్యుడని అడిగెను" (ఆదికాండము 23:4).

ఇశ్రాయేలీయుల దేశీయ స్మృతిలో ఐగుప్తులో పరదేశులుగా వారి అనుభవాలు జ్ఞాపకములు కూడ కలిసియున్నాయి. ఈ జ్ఞాపకము పరదేశీయుల యెడల దయతో వ్యవహరించులాగున చేయుటకు ప్రేరణగా ఉండినది (లేవీయకాండము 19:34). వాస్తవానికి, దేవుడు ఇశ్రాయేలు ప్రజలు ఈ భూమిపై గృహములో ఎల్లప్పుడు పూర్తిగా ఉండరు అనే విషయాన్ని మరచిపోడానికి ఎన్నడును అనుమతించలేదు. లేవీయకాండము 25:23లో ఎందుకు భూమిని శాశ్వతముగా అమ్మకూడదనే విషయాన్ని వివరించాడు: "భూమి

నాదే, మీరు నా యొద్ద కాపురమున్న పరదేశులు."

పేతురు మరియు ఆయన పత్రిక చదువు వారి యొక్క సమకాలిక ప్రపంచ జ్ఞానము ఈ మాటకు జీవం పోసాయి. ఒక ప్రాముఖ్యమైన దేశంలో పౌరసత్వము కలిగియుండుట అనేది గ్రీకు-రోమా ప్రపంచంలో అతిశయముతో గమనించదగినవి. "నేను కిలికియలోని, తార్సువాడనైన యూదుడను; ఆ గొప్ప పట్టణపు పౌరుడను" అన్న విషయాన్ని పౌలు క్లాడియన్ లిసియస్ సహస్రాధిపతికి జ్ఞాపకము చేసెను (అపొస్తలుల కార్యములు 21:39). ఈ విషయంలో ఆదర్శవంతమైన గ్రీకుదేశం దేశ ప్రజలకు సంబంధించిన ప్రతి కార్యక్రమములో ఆ దేశము పౌరుల సలహాలను, వారి అభిప్రాయాలను స్వీకరించడానికి ప్రతి పౌరుని ఆహ్వానించేది. దేశంలో నివసించు ప్రతివారును ఆ దేశము యొక్క పౌరసత్వాన్ని పొందే అవకాశం ఉన్నవారు అనే వాస్తవాన్ని బట్టి ఆ దేశం విషయంలో ఆ వ్యక్తి యొక్క గర్వము అధికమగును, వచ్చిపోయేవారికి వలసదారులకు ఆ దేశానికి చెందినవారము అని చెప్పుకొను హక్కుగాని మరియు దేశ భవిషత్తు విషయములో తమ అభిప్రాయములను తెలిపే అవకాశము కాని ఉండదు. వారు పరదేశులు, విదేశీయులు.

ఒక దేశంలో స్థిరనివాసం చేయకుండా, తన జీవితాన్ని పణంగాపెట్టుట ఒక వ్యక్తికి స్వల్పమైన జ్ఞానముగా తోచునని పేతురు వివరించాడు. తరువాత, పేతురు శరీరాశ ఆత్మ సంబంధమైన, నిత్యమైన ఆత్మకు "విరోధముగా పోరాడును" (2:11) అని సూచించెను. తాత్కాలికమునకు మరియు శాశ్వతమైనదానికి మధ్యగల తేడా. క్షీణతకు మరియు మారనిదానికి మధ్యగల తేడా. పేతురు తన పత్రిక చదువువారికి యిలా విన్నవించెను, "మీ భాగమును నిత్యమైన వాటి పై ఉంచుడి. మిమ్మును నాశనము వైపు వాల్చువాటి విషయములలో పాల్గొనకుడి."

జీవితమంతా యీ లోక భోగములను అనుభవించుటయే జీవితమని అనుకొనుటకు బుద్ధిహీనతయై యుంది. దైవభక్తిగల జీవితమును జీవించడానికి, యితర అనేక కారణాలు మనకు కలవు. క్రైస్తవులు మంచి జీవితమును సాగిస్తూ మరియు ఆయన నామము మహిమపరచుటకు సిద్ధమైయున్నప్పుడు దేవుడు మహిమపరచబడియున్నాడు (2:12). మంచితనము ద్వేషమును మరియు భక్తిహీనుల వ్యతిరేకతను వెల్లడిచేయును. యిది పులిసిన పిండిగా పనిచేసి యితరులను తన పరిధిలోనికి లాగుకొనును. క్రైస్తవుడు పరదేశియైయున్నందున, శరీరేచ్ఛలు లేనివారుగా జీవించమని పేతురు వారిని కోరడం లేదు. దేవునితో గల బంధుత్వము మరియు భాగస్వామును బట్టి సత్యము మంచితనము అను అద్భుతమైన వెలుగులోనికి చీకటి ప్రపంచమును తేవచ్చును.

12వ వచనములోని "దర్శన దినమందు దేవుని మహిమపరచునట్లు" అనే వాక్యానికి ఉన్న రెండు అర్థాలలో ఒకటి ఏమనగా, ఈ జీవిత కాలములో తప్పిపోయిన వారిని క్రైస్తవులు తమ మంచి జీవిత నడవడి వలన క్రీస్తు వద్దకు నడిపించుట అనే భావన. ఒకవేళ తప్పిపోయినవారు, క్రీస్తు వద్దకు తేబడితే, వారు రక్షించబడినందున దేవునిని మహిమపరచును. రెండవ సాధ్యమైన అర్థమేమనగా, దుర్మార్గులు, పాపములో తప్పిపోయినవారు ఎట్టి నిరీక్షణలేనివారు ఏవిధంగానైనప్పటికి అంత్యకాలము వచ్చినప్పుడు దేవుని యొక్క నీతిని దయను ఒప్పుకొనెదరు. దారి తప్పిపోవుట దానికదే దేవుని మహిమకు సాక్షముగా ఉండునని పేతురు చెప్పి యుండవచ్చు. ఈ రెండు విషయములలో; పేతురు తన

పత్రిక చదువువారికి అంత్యకాలము రానున్నది, మరియు వారు ప్రభువు వచ్చుచున్నాడనే దృష్టిలో జీవించవలెను అని జ్ఞాపకము చేసెను.

### యుక్త ప్రవర్తనగలవారై మూర్ఖుల నోరు మూయించుడి (2:13–17)

క్రైస్తవులు లోకమును శాసించులాగున సందేశమును మరియు జీవిత విధానమును రెండింటిని కలిగియున్నారు. వాస్తవానికి రెండునూ విడదీయరానివి, కానీ ప్రపంచము క్రైస్తవ జీవిత విధానము కంటె ఉపదేశమును చాలా తేలికగా నిర్లక్ష్యము చేయును. పేతురు తన పత్రిక చదువువారు క్రైస్తవ జీవితమును జీవించుట ద్వారా అజ్ఞానుల దూషణను నిశ్శబ్దపరచుట గమనించాడు. మనము ఈ పూర్వ చరిత్రను అర్థంచేసుకొన్నప్పుడు, "మనుష్యులు నియమించిన ప్రతి కట్టడకును" (2:13) లోబడియుండుడి అని పేతురు కోరినప్పుడు అంశములో కొంత మార్పు కలిగియున్నట్టు మనం చూడగలం. అధికారమునకై లోబడుటలో దైవభక్తితో కూడిన జీవితం మిళితమైయుంది. వారి స్వభావమునుబట్టి ప్రభుత్వాలు కోరుకుంటాయి. లోబడుటకు చట్టములు, నిర్వహించుటకు కార్యక్రమములు, చెల్లించుటకు పన్నులు మనకు ఉన్నవి. క్రొత్త నిబంధన సర్వసాధారణమైన సాక్ష్యమేమనగా, క్రైస్తవులు తమ ప్రభుత్వాలకు సహకరించాలి. కేవలం పరస్థితులు కఠినముగా ఉన్నప్పుడు మాత్రమే మనము దేవునిని అనుసరించాలా లేదా ఒక క్రమానుసారంగా ఏర్పరచబడిన అధికారాన్నే ధిక్కరించాలా అనే విషయంలో మనకు ఎన్నిక చేసుకొనే అవకాశం కలదు. పేతురు మరియు యోహానులకు అపొస్తలుల కార్యములు 5:29లో వచ్చినటువంటి సమయం మనకును రావచ్చు, కాని అట్టిది తరుచూ రాక పోవచ్చు. రోమీయులకు 13:1–7, 1 తిమోతి 2:1, 2, మరియు తీతు 3:1 వాక్యములు అధికారంలో ఉన్నవారిపట్ల ప్రార్థనను మరియు సహృదయమును కలిగియుండవలనని సిఫారసు చేయుచున్నాయి. వారి పగలో దూషించే అవకాశముంది, కానీ అధికారములు ఏర్పరచబడుటకు కారణం "దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకును సన్మార్గులకు మెప్పు కలుగుటకు" (2:14). ఆ స్థాయికి వారు చేరుటకు వారికి క్రైస్తవుల సహకారం, మరియు సహృదయం మరియు ప్రార్థనలు కలవు.

రోమా చిన్న ఆసియాలోని క్రైస్తవులు అధికారులకు ఆటంకము కలిగించుదురు అనే నేరము మోపబడి అపాయమునకు గురిచేయబడేవారు. ఆనాడు రాజును గూర్చిన ప్రస్తావన నిజంగా ఒకరి కనుబొమ్మలు ఎత్తునంత విశేషముగానుండేటిది. థెస్సలొనీకలో, మాసిదోనియాలోని రోమా అధికార పీఠము ద్వారా క్రైస్తవులు యిటువంటి నేరము మోపబడి అపాయమునకు గురి అయ్యిరి: "వీరందరు యేసు అను వేరొక రాజున్నాడని చెప్పి, కైసరు చట్టములను దిక్కరించేవారు" (అపొస్తలుల కార్యములు 17:7). బహుశ కొంతమంది క్రైస్తవులు లోకం యొక్క అధికారములు అనర్హమైనవని నిందించుట ద్వారా పరిస్థితిని చెడిపిరి.

ఎప్పుడైతే పరిస్థితులు ఉండవలసి విధంగా ఉన్నప్పుడు, క్రైస్తవులు చిన్న విషయాలలో గాని పెద్ద విషయాలలో గాని నియమించబడిన న్యాయము లేదా చట్టములకు విధేయత చూపవలెను. అంతేకాని దానిపై తీర్పును తీర్చకూడదు. మంచి పౌరులుగా దానికి లోబడాలి. దానికి వ్యతిరేముగా చేయటమనేది ప్రభువును, మరియు ఆయన ప్రజలను అనవసరమైన దూషణ, ఇబ్బందులకు మరియు అపహాస్యమునకు గురిచేయటం. అందుకే పేతురు 2:13లో,

"ప్రతి కట్టడకు ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి" అని తెలియజేసెను.

విధేయత యొక్క పూర్వోత్తర సందర్భములో 2:16లో పేతురు మొదటి సారిగా స్వాతంత్ర్యము అను మాటను గుర్తుచేశాడు: "స్వతంత్రులైయుండి" ఈ మాటలు మనకు సూచించునది ఏమనగా, విధేయత తానున్న క్రమమైన పరిధిలో స్వాతంత్ర్యముపై దాడి చేయటం లేదు. దానికి ఆటంకము లేకుండా దాని కక్ష్యలో అది సూచిస్తుంది, విధేయత స్వాతంత్ర్యముపై దాడికాదు. కానీ వాస్తవానికి స్వతంత్ర్యము యొక్క భయానక స్థితి ఏదనగా, ఒకరకమైన నిర్లక్ష్యపు స్వయంసంతృప్తి, యిది సంతృప్తి క్షణమునకు ఆవలి విషయముల వైపు చూడదు.

క్రొత్త నిబంధనలో, స్వాతంత్ర్యము అనునది ఎల్లప్పుడు నియమము మరియు నిగ్రహముల విషయ పరిధిలో ఆదర్శంగా ఉంచబడినది. యాకోబు ఈ వాక్యమును ఉపయోగించెను, "స్వాతంత్ర్యము యిచ్చు సంపూర్ణ నియమము" (1 పేతురు 2:16లో స్వాతంత్ర్యము అని తర్జుమా చేయబడిన అదే గ్రీకు పదము యాకోబు 1:25; 2:12లో కూడ ఉపయోగించబడింది). నియమము యొక్క పరిధిలో ఒక వ్యక్తి చాలా స్వతంత్రుడుగా ఉండగలడని అనడం అతి వివరణ కాదు. దేవుని ప్రజలు తమ స్వాతంత్ర్యమును నిగ్రహముతోను మరియు మంచి తీర్మానాలు చేయుటకును ఉపయోగించుటకు పిలువబడిరి. క్రైస్తవ స్వాతంత్ర్యము అనే పేరున స్వార్థమును మరియు ఏదేని చేయుటకు అనుమతించబడిందని సమర్థించరాదు. నిజానికి, క్రైస్తవుడు, దేవునికి దాసుడు, బానిస (2:16).

దేవునికి బానిసైయుండట స్వేచ్ఛతో కూడినది. వేరే బానిసత్వము ఎటువంటి సరైన దీవెనలు అందించలేదు. పాపమను దయలేని బానిసత్వము తీవ్రమైన శక్తిని కనపరచును. కొన్ని సంవత్సరముల క్రితం, నేనొక చిరునవ్వులు చిందించే యువతిని కలిసాను. తదుపరి కొంత కాలము వరకు ఆమెను చూడలేదు. అటు తరువాత అకస్మాత్తుగా ఆమె మా యింటి ప్రక్కగా నడుచుకుంటూ వెళ్ళటం చూసాను. ఆమె ముడతలుపడిన శరీరంతో వృద్ధురాలిగా కనిపించింది. ఆమె యౌవనకాలంలో ఆమె చేసిన నిర్లక్ష్యం క్షమించరానిదిగా మారింది. ఆమె మత్తు పదార్థాలకు దానికి తోడు ఇతర అలవాట్లకు లోనయింది – ఆ బానిసత్వం ఆమెలోని జీవితాశను కూల్చి చేదును మిగిల్చింది. ఆమెకు కలిగిన పాపంతో బానిసత్వం ఎన్నటికీ సడలించలేనిది.

స్వాతంత్ర్యము మరియు సంతృప్తికరమైన జీవితమును 2:17లో చెప్పబడిన నాలుగు ఆజ్ఞలవలన వచ్చును: "అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి." NIV గ్రీకులోని ఒక యుక్తిగల వ్యత్యాసమును పరిగణలోనికి తీసుకుంటుంది: "అందరికిని సరైన గౌరవమును చూపుము: విశ్వాసులైన సహోదరత్వమును ప్రేమించండి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి." కొలన్‌కు ముందున్న NIV యొక్క వాక్యభాగము KJVలోని "అందరిని సన్మానించుడి" అను వాక్యభాగమునకు సమానము. NIV చివరి మూడు ఆజ్ఞలను మొదట ఆజ్ఞ యొక్క వివరణ మరియు విస్తరణగా ప్రత్యక్షపరుస్తుంది. వేరొక మాటలలో, మేము సహోదరత్వమును ప్రేమించుట ద్వారా, దేవునిక భయపడుట ద్వారా మరియు రాజును సన్మానించుట ద్వారా అందరిని సన్మానించుచున్నాము. మన క్రైస్తవ కుటుంబాలను ప్రేమించుట, దేవునికి భయపడుట, అధికారులను, ప్రభుత్వాలను సన్మానించుట అనునది సరియైనది, మరియు

ధైవభక్తితో కూడినది.

### ప్రభువు మాదిరిని చూడుము (2:18-25)

పేతురు విధేయతపై ఆయన బోధను యింకను సంపూర్తి చేయలేదు. ప్రతి క్రైస్తవుడు దేవునికి దాసుడు, కాని కొంతమంది పేతురు పత్రికను చదువువారు భౌతికంగా బానిసలు (2:18). వారిలో కొంతమంది నిజంగా పశువులను కొనినట్టు కొనబడినవారు. ప్రభుత్వానికి విధేయులగుట ఒక విషయం, భావాలు లేని నిన్ను కొనిన యజమానికి విధేయుడగుట మరొక విషయం. మంచి దయగల దేవుడు స్వేచ్ఛాపరులైన తన పిల్లలను, వారి మంచి లక్షణాలను చెడగొట్టే అవకాశమున్న వేరొకని సొత్తుగా ఉండుటను ఎలా అనుమతించగలడు?

పేతురు సందేశమేమనగా: స్వాతంత్ర్యము, గౌరవము, బాహ్య పరిస్థితులపై ఆధారపడి ఉండేవి కావు. ఒక ధనవంతుడు, శక్తివంతుడు అయినప్పటికి బానిస కావచ్చు, మరియు ఎటువంటి అధికారం మరియు ధనములేని బానిస తన జీవితంలో దీవెనలను పొందవచ్చు. తన విధేయతనుబట్టి దాసుడు దేవునిని మహిమపరచవచ్చును మరియు ఆయన యిచ్చు స్వాతంత్ర్యమును అనుభవించవచ్చును.

తమ అభిప్రాయములతో ఏకీభవించునంతవరకు, యితరులు చేయమన్న వాటిని చేయుటకు కొందరికి కష్టముగా నుండును. మంచి యజమానికి లోబడటానికి దాసులు చాలా కొద్దిగా కష్టపడతారు. దీవెనకరమైనది ఏదైనా, ప్రశంసనీయమైనది ఏదైనా ఒకడు కలిగియుంటే, అది విధేయుడగుట కష్టమనిపించినప్పుడు మరియు చిన్నబుచ్చినప్పుడు విధేయులగుట ద్వారా వచ్చును (2:19). క్రైస్తవుని విశ్వాసానికి, ధైర్యానికి వాస్తవమైన పరీక్ష ఎప్పుడనగా, ఎప్పుడైతే స్వాభావికమైన కోరిక ఒకనిని ఒక మార్గములోనికి నడిపిస్తే అదే సమయంలో క్రీస్తులో కలిగియున్న తన విశ్వాసము వేరొక వైపునకు నడపించునప్పుడు అది వాస్తవమైన పరీక్ష. పేతురు, క్రైస్తవులైనవారిని చివరికి కఠినులైన యజమానులకు సైతం లోబడుమని చెప్పెను. ఒకవేళ శోధనలు రావలసినదైయుంటే మంచికై రానివ్వండి, తప్పుచేసినందుకు కాదు.

నూతన నిబంధన రచయితలు బానిసత్వము దేవునికి అవమానమని తప్పుపట్టలేదు. ఈ విషయం కొందరికి వింతగా ఉండును. పౌలు బానిసలకు యిచ్చిన సూచనలు పేతురు యిచ్చిన సూచనలతో సరిసమానమైనవిగా ఉన్నవి (ఎఫెస్సీయులకు 6:5-8; కొలొస్సయులకు 3:22-25; 1 తిమోతి 6:1, 2). సువార్త మనుష్యుని అంతరంగ జీవిత మార్పుకై ఉద్దేశించబడినది, కానీ బాహ్య పరిస్థితుల మార్పుకై కాదు అనేదానికి బానిసత్వము సాక్ష్యమని, అటు పేతురు గాని యిటు పౌలు గాని ఈ విషయాన్ని ఖండించలేదు. ఎవరైతే కొత్తవైన యంత్ర పరికరాలకొరకు, క్రొత్త వాహనాలకొరకు, లేదా ఆడంబరమైన ఇండ్లకొరకు జీవిస్తారో వారి గతి దుఃఖకరమైనది. అలాగే తన ఉద్యోగములో, పెళ్ళిలో, లేదా స్నేహితులలో అసంతృప్తిని ఆరోపిస్తారో వారి విషయం దుఃఖదాయకమైనది. అటువంటివారు బాహ్య సంబంధమైన వాటిని తమ సంతోషానికి తాళపు చెవి అనే అబద్ధాన్ని నమ్మారు.

ఎప్పుడైతే బానిస యొక్క శ్రమలు వాని సహింపును పరీక్షించునో అప్పుడు బానిస క్రీస్తు శ్రమలను జ్ఞాపకం చేసుకొనెను (2:21). క్రీస్తును భారమైన బరువు బాధ్యతలు ఓడించలేవు. ఓడిపోడు కూడ. వాస్తవానికి, క్రీస్తు దేవునిని మహిమపరుస్తూనే ఎలా శ్రమలను భరించాలో

మాదిరిని ఉంచెను. ఆయన దూషింపబడునప్పుడు, ఆయన శాపమునకు బదులుగా శపించుటకు ఆయన నోరు తెరచినవాడు కాదు. ఆయన మనుష్యుల అన్యాయమును అందరికి తీర్పు తీర్చువాని చేతికి అప్పగించెను (2:22, 23).

బానిసత్వమును గూర్చిన విషయ భాగములో, పేతురు మొదట క్రీస్తు శ్రమలను గూర్చి చెప్పెను; కానీ సిలువపై క్రీస్తు మరణం అనేక భావాలను కలిగియుంది. అది మాదిరి కంటే ఎక్కువగా వ్యాప్తి చెందినది అంటే, అవి కేవలం మాదిరిలుగా మాత్రమే కాదు అంతకంటె ఎక్కువగా విలువైనవి, యివి ఓ బానిస క్రీస్తు అడుగులను అనుసరించుటకై ప్రసాదించబడినవి. క్రీస్తు శ్రమపడుచున్న పాపములేని యెషయా 53:9లోని దాసుడు. ఆయన ఏ పాపము చేయలేదు. ఆయన నోట ఏ దూషణ కనబడలేదు. యెషయా 53లోని ఆత్మ వచనం 2:11-25లో వివరించబడింది. ఫిలిప్పు నపుంసకునికి బోధించినప్పుడు అతడు చదువుతున్న గొప్ప పాత నిబంధన భాగము యిదే (అపొస్తలుల కార్యములు 8:32, 33).

ప్రతి తరములోని క్రైస్తవులు తిరిగి ఆయా దేశానికి చాటించుటకు క్రైస్తవులకు ప్రభువు అందించిన సువార్త, మంచి సందేశమేమనగా, దేవుని కుమారుడు సిలువపై ఆయన తన సొంత పాపముల కొరకు చనిపోలేదు. మన పాపములకు పరిహారం చెల్లించబడుటకు ఆయన శ్రమపొందెను. దేవుని యొక్క గొఱ్ఱెపిల్లయందు విశ్వాసముంచుట ద్వారా ప్రతి మనుష్యుని పాపములు తుడచిపెట్టబడును: యేసు క్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పించబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధ పరచబడియున్నాము (హెబ్రీయులకు 10:10); "... అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5).

"క్రీస్తు మన పాపములను మ్రానుమీద మోసెను" అని పేతురు చెప్పెను (2:24). క్రీస్తు సిలువను "మ్రాను" అని సూచించడం ఆసక్తికరమైన విషయం. అపొస్తలుల కార్యములో పేతురు రెండు సందర్భాలలో ఈ వాక్య భాగమును ఉపయోగించెను. మొదటిది అపొస్తలుల కార్యములు 5:30 మరియు రెండవది 10:39. పౌలు ఈ వాక్యభాగమును పిసిదియలోనున్న అంతియొకయలోని సమాజ మందిరమందు తన సందేశములో ఉపయోగించెను (అపొస్తలుల కార్యములు 13:29). ఈ వ్యక్తీకరణకు మూలము గలతీయులకు 3:13నందున్నది, పౌలు ద్వితీయోపదేశకాండము 21:23ను ఎత్తి చూపెను: "మ్రాను మీద వ్రేలాడిన ప్రతివాడు శాపగ్రస్తుడు." క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపమునుండి విమోచించెనని పౌలు వివరించెను.

## ముగింపు

క్రైస్తవులు దైవభక్తిగలవారై వినయముగల జీవితమును జీవించాలని పౌలు అభ్యర్థిస్తుండగా, అందులో అనేక అంశాలున్నాయి. లోకంలో వారి యొక్క పరదేశీయ స్థితిని జ్ఞాపకం చేసాడు. వ్యతిరేకత మరియు దూషణను భారముగా చూచుటకంటె సవాల్లుగా చూడవలెను. సిలువ యొక్క శత్రువులు ఆశ్చర్యపడులాగున క్రైస్తవులు దైవభక్తితో కూడిన జీవితాలను జీవించవలెను. రోమీయులకు 12:19 యొక్క అభిప్రాయము లేదా మాటలను హెబ్రీయులకు 10:30నందు గమనించగలము: " 'పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమిత్తును' అని ప్రభువు చెప్పెను."

విధేయులగుట అంటే అధికారానికి, లేదా మనుష్యుల ప్రభుత్వానికి లోబడియుండుట. మనము ఈ విశ్లేషణను, ఒక క్రైస్తవుడు ఒక వ్యక్తికి లేదా సంస్థకు పని చేసేటప్పుడు వాని

శాయశక్తుల పనిచేయాలి అనే అంత దూరమునకు విస్తరింప చేయలేదు. మనుష్యుని యొక్క అధికారానికి క్రైస్తవుడు లోబడుట దేవునికి లోబడుటలోని భాగమై ఉంది. అతని మనఃపూర్వకమైన ప్రయాస మరియు విధేయతగల ఆత్మను బట్టి దేవుని నామము మహిమపరచబడును.

1 పేతురులో శ్రమలు అనునది విషయపూర్వకంగా మనకు ఎప్పటికీ దూరంగా లేవు కానీ ఇది మరల 2:18–25లో బయటికి వస్తుంది, కానీ ఈసారి బానిసత్వమునకు సంబంధించిన విషయ భాగములో కనిపిస్తుంది. అన్ని విషయాలలో, శ్రమలను జయించుటలో క్రీస్తు మాదిరి. ఆయన శ్రమలు తన సొంత పాపములకొరకు కాదు కానీ సమస్త మానవాళి పాపముల కొరకు.

ఘనమైన మరియు పరిశుద్ధమైన జీవితము కొరకై ప్రేరేపింపబడకుండునట్లు 2:11–25ను ఎవరు చదువగలరు?